
# మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా నగరంలో జమాతే ఇస్లామీ(JIH) వారి రక్తదాన శిబిరం...













**కరీంనగర్,సెప్టెంబర్12(పీసీడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం రోజున కరీంనగర్లో జమాతే ఇస్లామీ హింద్ కరీంనగర్ శాఖ, వారి ఆధ్వర్యంలో మొహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా "రహెమతుల్ ఆలమీన్"అని పేరుతో రక్తదానం కార్యక్రమానికి నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం మధ్యాహ్నం(2)గంటల నుండి సాయంత్రం(5)గంటల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమం మొదట సాలార్ చౌక్ మరియు తెలంగాణ చాక్, వద్ద పోలీస్ శాఖ ఇన్స్పెక్టర్ కరీంనగర్, వారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఈ రక్తదానం కార్యక్రమానికి కరీంనగర్ లోని పలు వార్డుల యువకులు పెద్దలు, అధిక సంఖ్యలో తరలివచ్చి రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. జమాతే ఇస్లామీ హింద్ సీనియర్ కార్యకర్త ఖైరుద్దీన్ మాట్లాడుతూ, నేటి రక్తదానం కార్యక్రమం మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా, సమాజానికి అతీతంగా మానవ సేవ భావంతో సమాజములో నివసించే మానవులకు ఎప్పుడైనా ఎలాంటి రూపంలోనైన, యాక్సిడెంట్లకు, ఆపరేషన్లకు, ఇంకా ఇతర అవసరాలకు అర్ధరాత్రి సమయాలలో బాధితులకు రక్తం లభించకపోవచ్చు, కానీ జమాతే ఇస్లామీ హింద్ కరీంనగర్ శాఖ వారు మానవసేవే మాధవ సేవ భావంతో ఇలాంటి చాలా సామాజిక కార్యక్రమాలు ప్రజలకు ఎలాంటి కుల మత భేదాలు లేకుండా ప్రజల మధ్యలో ఉంటూ సేవలు అందిస్తున్నారు. అలాగే రక్తదానం శిబిరం కూడా వాటిలో ఒకటి, ఈ రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్న వారికి మా జమాతే ఇస్లామి తరఫున ఒక మేబర్ షిప్ కార్డు ఇస్తున్నాము, ఆ కార్డు ఎప్పుడైనా మీకు రక్తం అవసరం ఉంటే, మా యొక్క జమాతే ఇస్లామీ హింద్ శాఖ, ఆఫీస్ వద్ద సంప్రదించ వలెను, ఏ సమయమైనా మేము మీ సేవకు అందుబాటులో ఉంటామని సూచించారు. జమాత్యే ఇస్లామీ హింద్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఈనెల 18 19 20 తేదీలలో పెద్ద ఎత్తున మహమ్మద్ ప్రవక్త జీవనశైలిమీద ఒక ఎక్స్పో కార్యక్రమం ద్వారా వివరించ బడును, మరియు చిన్నారులకు కల్చరల్ కార్యక్రమాలు కూడా నిర్వహించుచున్నారు, మరో రోజున అంతర్జాతీయ ఉర్దూ ముసాయిరా కూడా నిర్వహించుచున్నారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో కరీంనగర్ ప్రజలకు అందరూ ఆహ్వానితులని ఖైరుద్దిన్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని అన్ని జే ఐ హెచ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ...





**హుజూరాబాద్,సెప్టెంబర్12(పీసీడబ్ల్యూ న్యూస్):** ఫోటోగ్రఫీ మరియు వీడియోగ్రఫీ రంగాలలో ఆధునిక సాంకేతికతను పరిచయం చేయడానికి హుజూరాబాద్ మండలం ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నడుం కట్టింది. ఈ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల సెప్టెంబర్ 19 నుంచి 21 వరకు నార్సింగ్లోని ఓం కన్వెన్షన్లో నిర్వహించనున్న ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ను హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ వొడితల ప్రణవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు ఎంతో ఉపయోగపడుతుం దని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షుడు తలకొక్కుల హరిప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మార్కెట్లోకి వస్తున్న కొత్త కెమెరాలు, వాటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచడం ద్వారా ఈ ఎక్స్పో ఈ రంగంలోని నిపుణులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. ముఖ్యంగా, తాజా టెక్నాలజీతో పరిచయం పెంచుకోవడానికి ఇది ఒక చక్కటి అవకాశమని ఆయన అభిప్రాయపడ్డారు. అసోసియేషన్ అధ్యక్షుడు తలకొక్కుల హరిప్రసాద్ మాట్లాడుతూ, ఈ ఎక్స్పో ద్వారా ఫోటోగ్రాఫర్లు మరియు వీడియోగ్రాఫర్లకు కొత్త సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన కల్పించబడుతుందని పేర్కొన్నారు. ప్రత్యేకించి, ప్రస్తుతం ప్రాచుర్యంలో ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) టూల్స్పై అవగాహన పెంచుకోవడానికి ఇది ఒక మంచి ప్లాట్ఫారమ్ అని ఆయన చెప్పారు. ఈ ఎక్స్పో డిజిటల్ వీడియో రంగంలో నైపుణ్యం పెంచుకోవడానికి ఒక గొప్ప అవకాశంగా నిలుస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాచర్ల రాజు, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు భాష వేణి రాజేష్, కరీంనగర్ జిల్లా జాయింట్ సెక్రటరీ బింగి మురళీ మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు యాకుబ్ అలీ, ఎడ్ల కుమార్, ప్రధాన కార్యదర్శి దూలం చిరంజీవి, సంయుక్త కార్యదర్శులు బండి రమేష్, కన్నూరి రాజేష్, కోశాధికారి తాటిపల్లి మధుకర్, అధ్యక్షులు అయిత రాజేందర్ మరియు పలువురు సీనియర్ సభ్యులతో పాటు ఇతర ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు. ఈ ఎక్స్పోను విజయవంతం చేయడానికి అసోసియేషన్ సభ్యులు కృషి చేస్తున్నారు.

# సంగారెడ్డి ప్రజలకు శుభ్రత, నాణ్యతతో కూడిన సరిపడా మంజీరా నీళ్ళు ఇవ్వాలి

- అదనంగా సరఫరా చేసేందుకు 200 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేయుటకు సూచనలు
- మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులకు సూచించిన జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా కే అదనంగా కొత్త ఫిల్టర్ బెడ్,కొత్త ఇంటెక్ వెల్ నిర్మాణం చేయాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డి.హిందూ, ముస్లిం, క్రిస్టియన్ పండుగలప్పుడు ఉదయం, సాయంత్రం అదనంగా రెండు గంటల పాటు మంజీరా నీళ్ళు ఇవ్వాలి.సంగారెడ్డి మున్సిపాలిటీ లో ఇప్పుడున్న ఫిల్టర్ బెడ్ కు అదనంగా మరో ఫిల్టర్ బెడ్ , ఇంటెక్ వెల్ నిర్మించాల నీ ప్రతిపాదన.అవసరమైన చోట కొత్త డిస్ట్రిబ్యూషన్ లైన్స్, ట్యాంక్ ల నిర్మాణం చేపట్టాలి. ఇరిగేషన్ అలకేశన్ అవసరం ఉందని అధికారుల సూచన.హిందువులు, ముస్లిం లు, క్రిస్టియన్ ల పండుగ ల సందర్భం లో ఉదయం తో పాటు సాయంత్రం సమయం లో రెండు గంటల పాటు నీరు ఇచ్చేలా ఏర్పాట్లు ఉండాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డి.సంగారెడ్డి పట్టణ శివారు గ్రామాలైన కల్పగురు, కులబ్ గురు, తాల్లపల్లి , గంజి గూడెం , ఇరుగు పల్లి, కోత్లపూర్, ఫసల్ వాది తదితర గ్రామాల వరకు త్రాగు నీటి సరఫరా ఉండేలా డిజైన్ చేయాలి.రానున్న యాభై ఏళ్ల వరకు సంగారెడ్డి మున్సిపాలిటీ కి ఎలాంటి తాగునీటి ఇబ్బందులు రాకుండా ఉండేలా ప్రణాళికలు తయారు చేయాలి.ఇరిగేషన్, RWS అధికారులతో కలిసి మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించేందుకు నిర్ణయం.ఉమ్మడి రాష్ట్రం లో సంగారెడ్డి మున్సిపాలిటీ కి ప్రత్యేకంగా మంజీరా వాటర్ స్కీమ్ తెచ్చాను.రాష్ట్ర విభజన తర్వాత మంజీరా వాటర్ స్కీమ్ ను నాశనం చేశారు.మంజీరా వాటర్ స్కీమ్ స్థానం లో మిషన్ భగీరథ ను తెచ్చి వాటర్ సరఫరా కు ఇబ్బందులు తెచ్చారు.గతం లో ఉమ్మడి రాష్ట్రం లో మంజీరా స్కీమ్ ఇచ్చిన మాదిరిగా నీటి సరఫరా ఉండాలంటే ఏం చేయాలో చెప్పండి అంటూ అధికారులను అడిగి తెలుసుకున్న జగ్గారెడ్డి.ఇప్పుడున్న రెండు మోటార్ల స్థానం లో మరో రెండు కొత్త మోటార్లు కావాల నీ కోరిన అధికారులుపండుగల రోజు ఉదయం, సాయంత్రం రెండు గంటలు మంజీరా నీరు రావాలని అధికారుల ను ఆదేశించిన జగ్గారెడ్డి.మిషన్ భగీరథ పై ఆధారపడకుండా సరఫరా చేయాలన్న జగ్గారెడ్డి.కొంత మేర మిషన్ భగీరథ పై ఆధారపడాల్సి వస్తుందని తెలిపిన అధికారులు.ఉమ్మడి రాష్ట్రం లో మిషన్ భగీరథ కు సంబంధం లేకుండా మంజీరా నీరు ఇచ్చినప్పుడు ఇప్పుడు ఎందుకు సాధ్యం కాదు అని అధికారులను ప్రశ్నించిన జగ్గారెడ్డి.కారణం ఏంటి? మంజీరా వాటర్ స్కీమ్ లో ఎందుకు అప్పుడు మార్పులు చేయాల్సి వచ్చిందని అధికారులను ఆరా తీసిన జగ్గారెడ్డి.మిషన్ భగీరథ తో సంబంధం లేకుండా డైరెక్ట్ గా పాత మంజీరా వాటర్ స్కీమ్ మాదిరిగా నేరుగా సంగారెడ్డి మున్సిపాలిటీ కి మంజీరా నీళ్ళు సరఫరా చేయాలని, ఇది నా టార్గెట్ అని అధికారులకు తెలిపిన జగ్గారెడ్డి.

# సీతారాం ఏచూరి స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహిస్తాం



- సీతారాం ఏచూరి చొరవతోనే దేశంలో ఒకే వేదికపై 28 రాజకీయ పార్టీలు
- సీతారాం ఏచూరి కృషితోనే సోషలిజం ముందుకు.
- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీతారాం ఏచూరి గురించి మాట్లాడుకోవడం అంటే మార్క్సిస్టు పార్టీ గురించి మాట్లాడుకున్నట్టే అని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాముల అన్నారు. శుక్రవారం సిపిఎం పార్టీ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మతోన్మాదదాడులు, రాజ్యాంగం, సెక్యులరిజం అవకాశంగ అనే అంశంపై సెమినార్ స్థానిక కేకే భవన్లో నిర్వహించడం జరిగింది.సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా సెమినార్లో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు మాట్లాడుతూ ఏచూరి విద్యార్థి దశ నుంచే ఉద్యమాలకు నాయకత్వం వహించారని గుర్తుచేశారు. ఢిల్లీ జేఎన్యూలో ఎమర్జెన్సీ కాలంలో ఇందిరాగాంధీ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులను సమీకరించి, నిరసనలు చేపట్టారని తెలిపారు. ఎమర్జెన్సీ కాలంలో యూనివర్సిటీలో జరిగిన దాడులపైన ఆనాటి యూనివర్సిటీ ఛాన్సలర్ అయినా ఇందిరాగాంధీ రాజీనామా కోరుతూ ఆందోళన చేసిన ధైర్యశీలి అని చెప్పారు. సోవియట్ యూనియన్ పతనం తర్వాత 1992లో పార్టీ మహాసభలో సోషలిజంపై సమగ్ర రిపోర్టు సమర్పించి, శాస్త్రీయ విశ్లేషణతో మార్గనిర్దేశం చేశారని అన్నారు. "ప్రపంచంలో అనేక దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు క్షీణించినా, భారతదేశంలో మాత్రం సీపీఐ(ఎం) బలంగా నిలబడగలిగింది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జయరాజు,పార్టీ జిల్లా కార్యదర్శి వర సభ్యులు బీరం మల్లేశం,ఏ మాణిక్యం జిల్లా కమిటీ సభ్యులు ఎం,యాదగిరి, రేవంత్ సిపిఎం నాయకులు బాగా రెడ్డి, అశోక్, మహేష్, రాజయ్య నాగభూషణం, శ్రీనివాస్, ప్రసన్న మహేష్, తదితరులు పాల్గొన్నారు

# అందోల్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం




## ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఆందోళ్ నియోజకవర్గం పరిధిలోని ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం కార్యక్రమం.ఈ సందర్భంగా నియోజక వర్గం లోని ఉత్తమ ఉపాధ్యాయులను మంత్రి ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ప్రభుత్వం విద్య , వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందోల్ నియోజక వర్గాన్ని విద్య , వైజ్ఞాన కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. నియోజక వర్గం లో బాలికల విద్యాభివృద్ధి కి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు . ఇప్పటికే మహిళా పాలిటెక్నిక్ కాలేజ్ లు,నర్సింగ్ కాలేజీలు, కేజీబీవీలు,మోడల్ స్కూల్ లు, గురుకులాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు,సుమారు 160 ఎకరాల్లో JNTU ఎంతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు . మెరుగైన విద్య, ప్రమాణాలతో కూడిన వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా.ఉత్తమ పౌరులుగా తీర్చిద్దిదే గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందన్నారు . ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న అధ్యాపకులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.



